

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం18 నవంబర్ 2025 - పేజీలు 9




జీయర్ నిలయానికి విచ్చేసిన

## చిన్న జీయర్ స్వామి

5 లో..



గంజాయి మహమ్మారిని

## కూకటివేళ్లతో పెకలించాలి

5 లో..



స్థానిక సంస్థల ఎన్నికల్లో

## టిడిపిదే గెలుపు కావాలి

5 లో..

# పద్ధతి మార్చుకోండి.. సమస్యలపై దృష్టి సారించండి



- పి.జి.ఆర్.ఎస్ కు 247 అర్జీలు - సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపకపోతే చర్యలుంటాయ్
- జిల్లా అధికారులను హెచ్చరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో స్వీకరిస్తున్న అర్జీల పట్ల పూర్తి స్థాయి శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలితో కలసి పి.జి.ఆర్.ఎస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్కు ప్రభుత్వం అత్యంత అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు అందజేస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. పద్ధతులు మార్చు కోవాలని, స్వయంగా పర్యవేక్షణ చేయాలని... సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించి పరిష్కారం చేయాలని లేదా దాని పరిస్థితి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ కు 247 అర్జీలు అందాయి. ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు గ్రామానికి చెందిన దాసరి లలిత కుమారి ఉద్యోగ నిమిత్తం కువైట్ వెళ్లి మూడు సంవత్సరాల తర్వాత వచ్చానని, ఆమె ఇంటిని బాబాయ్ ఆక్రమించుకొని విద్యుత్ బిల్లు, ఇంటి పన్ను మార్పు చేసుకున్నారని ఇల్లు ఖాళీ చేయటం లేదని, ఆరు సంవత్సరాలుగా న్యాయం చేయాలని అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. గుంటూరు వేళంగినగర్ కు చెందిన సునీత తన ఇంటి పక్కన ఉన్న అమ్మమ్మకు చెందిన స్థలాన్ని పక్కింటి వాళ్ళు ఆక్రమించుకున్నారని, 10 సంవత్సరాలుగా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. “ పెదనందిపాడు కు చెందిన పంతంగాని సాంసన్ తనకు చెందిన రెండు ఎకరాల పొలాన్ని 2007లో ఆక్రమించుకున్నారని, అప్పటి నుంచి న్యాయం చేయాలని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్ కు అర్జీ

5 లో

> “ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని, అయితే కొంత మంది అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపించడం లేదని, అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. కొన్ని సార్లు క్రింది స్థాయి సిబ్బంది పర్యవేక్షణ కనిపిస్తుందని, సరైన సమాచారం ఇవ్వడం లేదని, సమస్య కొనసాగుతోందని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చి అర్జీలు అందజేస్తున్న ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని ఆదేశించారు.”

ఉర్దూ పాఠశాలల్లో

## విద్యార్థుల నమోదు పెంచాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక

**గుంటూరు కలెక్టరేట్ మెజర్ న్యూస్ :** జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లాలోని నలుగురు ఉర్దూ ఉపాధ్యాయులు తాడేపల్లి ఎంపీపీ ఎస్ బి ఆర్ పురానికి చెందిన ఎం.,బురాన్ , చేబ్రోలు మండలానికి చెందిన సిరాజ్ బేగం, మున్సిపల్ కార్పొరేషన్ గుంటూరు నగరానికి చెందిన షేక్ అర్షతుల్లా, మేడికొండూరు మండలానికి చెందిన లాలీమూన్ అవార్డు పొందటం ఎంతో అభినందనీయమని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు పొందిన ఉపాధ్యాయులు ఇంకా బాధ్యతగా పని చేయాలని, ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని దానిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు. గుంటూరు మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఖుద్దుస్, ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీఅధికారి ఎండి ఖాసీం

వివరాలు 5లో...

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం ఉపాలయమైన లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ హాజరై భక్తులకు పూజా ద్రవ్యములను ఉచితంగా అందజేశారు. భగవన్నారాయణ సొంత ఖర్చులతో 3 వేల మంది భక్తులకు అన్న దానం నిర్వహించారు. దేవతీ భగవన్నారాయణ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా తాను పూజా ద్రవ్యాలను భక్తులకు ఉచితంగా అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలకు స్వామి వారి కృపా, కటాక్షములు అన్నివేళలా ఉండాలని, స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారు..కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు,ఆలయ ఈఓ సునీల్, ఆర్యవైశ్య సంఘ నాయకులు మాయేటి సూర్య వేణుగోపాల కృష్ణ శ్రేష్టి దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

**ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ శ్రీధర్‌కు వినతి**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** కష్టాల్లో ఉన్న కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని,కల్లు అమ్మకాలు దెబ్బతీస్తున్న బెల్ట్ షాపులు, నకిలీ మద్యాన్ని పూర్తిగా అదుపు చేయాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ కళ్ళు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సీ హెచ్ శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నరసింహమూర్తి, అధ్యక్షులు వాకా రామచంద్ర రావు మీడియాతో మాట్లాడుతూ కమిషనర్ గీత కార్మిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. హామీ మేరకు సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కల్తీ మద్యం, బెల్ట్ షాపుల వల్ల కల్లు అమ్మకాలు లేక గీత కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గుడి, బడి, దేవాలయం, చర్చిలు అనికూడా చూడకుండా ఎక్కడపడితే అక్కడ 24 గంటలు మద్యం అమ్మకం వల్ల కల్లు అమ్మకాలు ఉండడం లేదని తెలిపారు. తమ వృత్తి ప్రమాదం అని తెలిసినా కుటుంబాలను పోషించుకోవడానికి అనాదిగా వస్తున్న కులవృత్తిని నేటికీ లక్ష మంది చేస్తున్నారని తెలిపారు. తాటికల్లు, తాటి బెల్లం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్య నిపుణులు, అనేకమంది శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి తెలిపారని తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా గీత వృత్తిని ఆధునికరించి, ప్రోత్సహించి, అభివృద్ధి చేసి గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి గీత కార్మికులకు మధ్య వారధిలా పనిచేయడానికి ఉన్న కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ పునరుద్ధరించాలని కోరారు. 2017 సంవత్సరంలో రద్దు చేసిన ఎక్స్‌గ్రేషియా పునరుద్ధరించాలని, ప్రమాదంలో చనిపోయిన, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చెట్టుకు పది రూపాయల చొప్పున చెల్లించుకుని గీత కార్మికునికి చెట్టుపై హక్కు కల్పించాలని కోరారు. ఈత వృత్తికి రక్షణ కల్పించి, వృత్తిలో ఉపాధి అవకాశాలు పెంచాలని, నీర, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గీత కార్మికులు తలరాతలు మారతాయని ఆశించారని, ఈ కాలంలో కల్లు అమ్మకాలు లేక వృత్తిలో బ్రతకలేక అవస్థలు పడుతున్నారని విన్నవించారు. రాష్ట్రంలో అనకాపల్లి, పరవాడ, శ్రీకాకుళం, అమలాపురం, రాజమండ్రి, ములకలపల్లి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో స్పిరిట్ తో కల్తీ మద్యం తయారుచేసే పరిశ్రమలుగా నడుస్తున్నాయని, వాటిపై సిబిఐ ద్వారా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఎక్స్ గ్రేషియా మరణించిన వారికి రూ.5లక్షలు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు ,తాత్కాలిక వికలాంగులకు రూ. లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని కోరారు. కేరళ రాష్ట్రం వలె గీత వృత్తికి రక్షణ కల్పించాలని, కల్లు అమ్మకాలకు ఏ ఆటంకాలు కల్పించరాదని కోరారు. వృత్తిలో ప్రమాదాలు తగ్గించేందుకు సేఫ్టీ మేకులు ఇవ్వాలని కోరారు. కల్లు తెచ్చుకునేందుకు ద్విచక్ర మోటార్ సైకిల్ లు వృత్తి చేసే వారికే ఇవ్వాలని కోరారు. గీత కార్పొరేషన్ ను పునరుద్ధరించి, నిధులు కేటాయించి, గీత కార్మికుల సంక్షేమానికి పని చేయించాలని విన్నవించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఉన్న రాష్ట్ర తాటి బెల్లం ఫెడరేషన్ కు నిధులు కేటాయించి బెల్లానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్ర దేవుడు, సహాయ కార్యదర్శులు బొక్క చంటి, బి నాగేశ్వరరావు, ఎస్ అప్పారావు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**- ఎస్సై రవి బాబు**




**క్రోసూరు, మేజర్ న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని క్రోసూరు ఎస్సై రవి బాబు స్పష్టం చేశారు. క్రోసూరు పొలాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకొని పలు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల రోడ్డుపై వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. మద్యం సేవించిన తర్వాత డ్రైవింగ్ చేస్తున్నారని, తద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇటీవల బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 70 మంది పై కేసులు నమోదు చేయడంలో జిల్లాలో ప్రథమ స్థానం లో ఉన్నట్లు ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పరిధిలోని పేకాట శిబిరాలు, వ్యభిచారం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పేకాట నిర్వహిస్తున్న గుంపులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్టు వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు సమాజంలో అసాంతి వాతావరణానికి దారితీస్తాయని, ప్రజా శాంతికి విఘాతం కలిగించే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్సై రవి బాబు స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారెవరైనా ఉండి, సమాచారం అందిన వెంటనే తక్షణమే దాడులు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఉందని, తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద చర్యలను పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని, ఎవరి ప్రభావం, ఒత్తిడి ఉన్నప్పటికీ చట్టవ్యతిరేక కార్యక్రమాలపై ఏమాత్రం రాజీ ఉండదని ఎస్సై రవి బాబు పేర్కొన్నారు.

# లక్ష్యాన్ని నిర్ణయించుకొని సాధించుకోవాలి




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ప్రణాళికాబద్ధంగా సాధించుకోవాలని పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు కోరారు. సోమవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనంను గ్రంథాలయ అధికారి మహమ్మద్ అలీ స్థానిక లైబ్రరీలో నిర్వహించారు. ప్రజాకవి దర్శి శేషారావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి, చదివిన పాఠశాలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తేవాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతిరోజు పుస్తక పఠనం చేయాలన్నారు. గ్రంథాలయాల్లో చరిత్ర ఆర్థిక సామాజిక రాజకీయ పుస్తకాలు ఉన్నాయన్నారు. వాటిని చదవటం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ మాట్లాడుతూ పుస్తక పఠనం చేయడం ద్వారా రీడింగ్ స్కిల్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రసాయనాలు వీడి-రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావాలి

**క్రోసూరు డివిజన్ మాస్టర్ ట్రైనర్ జయలక్ష్మి**




**క్రోసూరు , మేజర్ న్యూస్:** ప్రస్తుత కాల పరిస్థితుల ప్రకారం రైతులందరూ రసాయనాలు వీడి ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండి, పెట్టుబడి తగ్గి రైతుకు ఆదాయం వస్తుందని క్రోసూర్ డివిజన్ జయలక్ష్మి అన్నారు. సోమవారం క్రోసూరు వెలుగు కార్యాలయం నందు క్రోసూరు, అచ్చంపేట, అమరావతి మండలాల్లో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రతి ఒక్క రైతును వారి పొలంలో రాజీలేని సూత్రాలను పాటించే విధంగా సిబ్బంది పని చేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్క సిబ్బంది ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్ ను సాగు చేయాలని అన్నారు. మీ గ్రామాల్లో రైతులు భూములను 365 రోజులు పచ్చని పంటలతో కప్పి ఉండే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ఆర్డీఎస్, ఎస్ టి ఎస్ కిట్లను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టీలు శ్రీనివాసరెడ్డి, పగిడి రాజు, శ్రీనివాస్ రెడ్డి, డిజిటల్ ఎల్టు కృష్ణవేణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడేపల్లి కేఎల్ రావు కాలనీ వాసులకు న్యాయం చేయాలి

**–కమిషనర్ అలీంబాషాకు వినతి**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తాడేపల్లి కెఎల్ రావు కాలనీ ఇళ్లు తొలగించిన పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని కోరుతూ సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అలీంబాషా కు వినతిపత్రం అందజేశారు. గత నాలుగు దశాబ్దాలుగా ఇళు వేసుకుని నివాసం ఉంటున్న కుటుంబాలను ఐరన్ బ్రిడ్జి నిర్మాణం కోసం తొలగించడం అన్యాయమని విన్నవించారు. కాలనీలో నివాసం ఉంటూ విజయవాడలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇళు తొలగిస్తే తాము ఎలా బ్రతకాలని కమిషనర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.సీపీఎం గుంటూరు జిల్లా నాయకులు డి శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ పేదల ఇళ్లను తొలగించడం దారుణమని అన్నారు. తొలగించిన పేద కుటుంబాలకు ప్రకాష్ నగర్, ఆత్మకూరు గ్రామ పరిధిలో ఉన్న స్థలాల్లో స్థలం ఇస్తామని అధికారులు చెప్పడం సబబు కాదని అన్నారు. ఒక ప్రాంతంలో 66 గజాలు, మరొక ప్రాంతంలో 72 గజాలు ఇస్తామంటున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు రెండు సెంట్లు పేదలకు ఇళ్ల స్థలం ఇస్తామని చెప్పారని, ఆ మేరకు స్థలం ఇచ్చి, ఇల్లు తొలగించిన అందుకు నష్టపరిహారం, రుణం సౌకర్యం కల్పించాలని కోరారు. సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కే ఎల్ రావు కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరారు. తాడేపల్లి మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు డి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నష్టం పరిహారంతో పాటు, రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని అన్నారు. సి ఆర్ డి ఏ పరిధిలో ఉన్న భూముల్లో కేఎల్ రావు కాలనీ పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వవచ్చునని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి విజయభాస్కర రెడ్డి, కే రామకృష్ణ, బర్నబాసు, సిపిఐ నాయకులు టి వెంకటయ్య, వైసీపీ నాయకులు సిహెచ్ మధు శ్రీనివాస్, కాలనీవాసులు ఎం ప్రమీల, టి శివ పార్వతి, ఎం అనసూయ, పి రిజ్వానా, జి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వక్తృత్వ పోటీలు

**పాత గుంటూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ గారి ఆధ్వర్యంలో నాలుగో సోమవారం వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగింది. జూనియర్స్ విభాగం వారికి "భారత రాజ్యాంగ దినోత్సవం" అనే అంశంపై సీనియర్స్ విభాగం వారికి " ఏ.ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" అనే అంశంపై కళాశాల స్థాయి వారికి " సైబర్ సెక్యూరిటీ" అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగినది ఈ పోటీలకు ఎన్. మాధవి లత గారు జూనియర్ లెక్చరర్ సివిక్స్ ఉమెన్స్ కాలేజ్ గుంటూరు, కె. భూ లక్ష్మి జూనియర్ లెక్చరర్ తెలుగు ఉమెన్స్ కాలేజ్ న్యాయనిర్ణేయతలగా వ్యవహరించారు. ఈ పోటీలకు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులు ఇవ్వబడును అని కార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు కందుల ఝాన్సీ లక్ష్మి, డా.ఉప్పాల. శ్రీనివాస ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ ,ఆర్. కుమార్ , లైబ్రేరియన్స్ జి.శ్రీనివాసరావు, వి. విజయ కుమార్ , జె. వెంకటేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్స్ ,జి. శ్రీనివాసరావు , వై. బ్రహ్మయ్య, టైపిస్ట్ కంపా. శ్రీనివాసరావు, జి. రాజేష్ , రికార్డు అసిస్టెంట్ తాటి విజయ్ కుమార్, యం. సంజయ్ ఆఫీస్ సబార్డినేట్స్ శాంతి భాయి , పర్వీన్ సుల్తానా , వి. రాజేశ్వరి జి.కళ్యాణి పాల్గొన్నారు.

# పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మళ్లీ రుజువైంది

**– 5 ఏళ్లలో పైసా తీసుకు రాలేని వైకాపావి పనికిరాని విమర్శలు – విశాఖ సదస్సు ద్వారా రాష్ట్రాభివృద్ధికి బలమైన బ్లూ ప్రింట్: జీవీ ఆంజనేయులు**



**వినుకొండ మేజర్ న్యూస్:** విశాఖ సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మరోసారి రు జువైందని, అయిదేళ్లలో పైసా తీసుకునిరాని వైకాపా వాళ్లు దానిపై చేసే పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన బ్లూప్రింట్ ఇచ్చిన ఇలాంటి కార్యక్రమంపైనా బ్లూ మీడియా విషం కక్కడం విషాదకరమని మండిపడ్డారు. 12 ప్రధాన రంగాల్లో 13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఒప్పందాలు కుదరడం రాష్ట్ర చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్ అన్న జీవీ అందుకు సంతోషించాల్సింది, సంబరాలు చేయాల్సింది పోయి చౌకబారు విమర్శలు చేయడం వైకా పా దివాళాకోరు, దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కూటమి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి న 20లక్షల ఉద్యోగాలకు మించిన ఫలితాలు వచ్చేలా జరుగుతున్న కృషిని ఓర్వలేని ఏడుపుల ని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో చంద్రబాబు అనే అయస్కాంతం ప్రపంచవ్యాప్త పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నంత వరకు ఇకపై ఏపీ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి కల్పన కోసం సమగ్ర విధానాలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. విశాఖ పెట్టుబడుల సదస్సుతో రాష్ట్ర ఆర్థిక జీవనాడిగా ఉన్న విశాఖకు బలమైన పునాది పడిందని, పెట్టుబడిదారుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం లక్షల కోట్ల పెట్టుబడులే అన్నారు. మంచి పాలన, ఆకర్షణీయమైన విధానాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం... అన్నీ వెరసి అంతర్జాతీయ పెట్టుబడి దారులకు ఏపీని అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానంగా నిలబెట్టాయని తెలిపారు. ఇదే సమయం లో అభివృద్ధి వికేంద్రీకరణపైనా కూటమి ప్రభుత్వం అత్యంత దృష్టి సారించిందని స్పష్టం చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ 3ప్రాంతాల ప్రత్యేకతలకు అనుగుణంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి సమతుల అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. స్టార్టప్స్ నుంచి మెగా మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ వరకు వివిధ రంగాల్లో పెట్టుబడులు రావడం వల్ల ప్రతి జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇదే వేగం కొనసాగితే ఏపీ దేశంలోనే పెట్టుబడులకు నంబర్ %-%1 డెస్టినేషన్ అవుతుంది విశ్వాసం వ్యక్తం చేశారు.



## కార్మిక చట్టం ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్

**నరసరావుపేట, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలోని జాతీయ బ్యాంకులలో పని చేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ.. జాతీయ బ్యాంకుల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల జీతాలను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చేయాలని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ పని గంటలు పెంచి, ఎక్కువ పని చేయించుకుంటూ నామాత్రం జీతాలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు, రోడ్డ అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యు. రాజు, ఎస్కే.జాను సైదా తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవా సంఘం కార్తీక వనసమారాధనలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ పట్టణం శ్రీనివాస్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమారాధన మహోత్సవం లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జీవీ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన వనసమారాధనలో పాల్గొని, భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంఘం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిత్య అన్నదానానికి రూ.2లక్షల విరాళం అందజేత

**నరసరావుపేట, మేజర్ న్యూస్:** నరసరావుపేట పట్టణంలో ఉన్న ఎన్జీవో కాలనీ 25వ వార్డుకు చెందిన పొందూరి సాంబశివరావు, పొందూరి రామారావు, పొందూరి వెంకట రమణమ్మ కుటుంబ సభ్యులు దాతృత్వం చాటారు. సోమవారం కోటప్పకొండ శైవక్షేత్రంలోని నిత్య అన్నదానం సత్రానికి విరాళం ప్రకటించారు. ఈమేరకు నరసరావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2,11,000 రూపాయలు విరాళంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేతులు మీదుగా ఆలయ ఈవో దాసరి చంద్రశేఖర్ కు చెక్కు అందజేశారు. ఈసందర్భంగా దాతలను శాలువాతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కావూరి శ్రీనివాసరావు, 25వ వార్డు ప్రెసిడెంట్ బుడపాటి బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జష్టి బాబు, ఈదర శ్రీనివాసరావు , హనుమంతరావు పాల్గొన్నారు.

## ఏపీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్‌ను సందర్శించిన వెలగలేటి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పవన్ సాదరంగా స్వాగతం పలికారు. ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుభద్రని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. క్రెడిట్ సొసైటీలో బ్రాహ్మణులకు ఇంటి, బంగారంపై ఇచ్చే రుణాలు, బ్రాహ్మణ మహిళలకు రుణాలు, బ్రాహ్మణ యువత చిరు వ్యాపారాలు పెట్టుకోవడానికి రుణాలు, అర్చకులకు అర్చకమిత్ర, పురోహిత మిత్ర పథకము బ్రాహ్మణ కార్పొరేషన్ , క్రెడిట్ సొసైటీ మరింత బలోపేతం, క్రెడిట్ సొసైటీ సభ్యత్వాలు చేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలని దానిపై సొసైటీ మేనేజర్ గారితో చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పవన్, చలపతి, బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి జితేంద్ర గుప్తా, ప్రతాప ప్రసాద్, జంధ్యాల సాయి రాదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ , యువకులకు శిక్షణా తరగతులు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం నైపుణ్య అభివృద్ధి , శిక్షణా సంస్థ వారి అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సత్తెనపల్లి నందు ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని శిక్షణా సంస్థ బాధ్యులు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల అభ్యర్థుల నుండి ఈ నెల 17 వ తేది నుండి 22 తేదీ వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు దరఖాస్తులు స్వీకరిస్తున్నా మన్నారు. నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి, యువకులు 10 వ తరగతి ఆ పైన చదువుకున్నటు వంటి 16-40 సం.ఎల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరారు. ఔత్సాహికులు ముందుగా రామకృష్ణారెడ్డి ఇందూరి 8074393466 నెంబర్లో సంప్రదించాలన్నారు. కోర్స్ వివరములు ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ కంప్యూటర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ కస్టమర్ రిలేషన్, ఎమ్మెస్ ఆఫీసు మరియు కమ్యూనికేషన్స్ స్కిల్స్.కాల వ్యవధి : 2 నెలలు. అభ్యర్థులు ఆధార్ కార్డు, చదువు కున్న మార్క్స్ మెమో జిరాక్స్ కాపీలు, పాస్ సైజు ఫొటోస్ -2 తీసుకుని నేరుగా సంప్రదించాలన్నారు.



## నీతి కథలతో నైతిక విలువలు

### గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు ఆటల పోటీలు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** నీతి కథలతో చిన్నారులకు నైతిక విలువలు, భాష ప్రావీణ్యం ,వినికిడి ఊహాజనిత శక్తి ,తదితర అంశాలు మెరుగుపడతాయని విశ్రాంతి ఉపాధ్యాయుని ఉమామహేశ్వరి అన్నారు. సోమవారం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయంలో ఆటల పోటీలు, నీతికథలు చెప్పుడం, మూజికల్ చైర్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... ఆటల పోటీలు ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ, పోటీ తత్వం మెరుగుపడుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల పంపిణీ చేశారు.ఈ పోటీలలో ఎంపీపీ ఎస్ , సరస్వతి శిశు మందిర్ పాఠశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది రమేష్ ,రజినీలు ఉన్నారు.

# కరాటేలో సత్తా చాటున సత్తెనపల్లి విద్యార్థులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** హైదారాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు, యన్. యస్. యన్ కరాటే లీగ్ సీజన్.1జరిగినది. ఈ లీగ్ లోమొత్తం తొమ్మిది రాష్ట్రాలు పాల్గొన్నవి. ఇందులో బాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి కి చెందిన విద్యార్థులు 10,మంది ఫాల్గొనగా 9, మంది విద్యార్థులు రికార్డు స్థాయిలోవిజయం సాదించి నియోజకవర్గానికి కి మంచి పేరు తెచ్చారు. ఇంతటి ఘనవిజయం సాదించిన విద్యార్థులును ఉద్ధేశించి ఆర్గనైజర్, అనుముల. వీరబ్రహ్మం. సెన్ సాయ్ :అనుముల. రాంబాబు. అనుముల. రామయ్య. లు మాట్లాడుతూ వారికి అబినందనలు తెలిపారు. ఇక ముందు కూడా సత్తెనపల్లి కి చెందిన విద్యార్థులు, జాతీయ, అంతర్జాతీయ, స్థాయిలో విజయాలు సాదించాలని కోరారూ. విద్యార్థుల వివరాలు:సబ్ జూనియర్ కేటగిరి కటావిబాగం.బి. టిష్యంత్: గోల్డ్,.యల్. గేష్ణు: గోల్డ్ ,యల్. కిరీట్.: గోల్డ్ ,యమ్ వి బాలాజీ : గోల్డ్,.కె. తేజ్ ప్రకాష్:గోల్డ్ ,బి. సత్యనారాయణ: సిల్వర్, బి. అక్షయరెడ్డి: గోల్డ్ , భాలికల, "కాడెట్" కటా విబాగం:లో తోట.నిఖిత: బ్రౌంజ్,అండర్. "21"బాలుర కటావిబాగం: డి. యమ్. యస్. రామ బ్రహ్మాచారి లు:సిల్వర్ బహుమతులు పొందారు.

# శైవ క్షేత్రాలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకూరపాడు నాగేంద్ర స్వామి దేవస్థానం, భ్రమరాంబికా సమీత రామలింగేశ్వర స్వామి, 75 తాళ్లూరు, బలుసుపాడు, లగడపాడు,చిన్నమెక్కెన, కంభంపాడు కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు తెల్లవారుజామున పుణ్య స్థానాల ఆచరించి ఉపవాసాలతో ఓం నమశ్శివాయ అంటూ దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో వేద పండితులు పాల్గొని తెల్లవారుజామున గణపతి పూజతో ప్రారంభించి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, పుష్పాభిషేకాలతో శివలింగాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## చిన్న జీయరు స్వామి ఆశీర్వచనం పొందిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ దంపతులు

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని జీయర్ నిలయంలో భవనాసి మల్లిక పరమపదోత్సవ కార్యక్రమానికి ఆధ్యాత్మిక గురువు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయరు స్వామి విచ్చేశారు. దీనిలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి దంపతులు హాజరై చిన్న జీయరు స్వామి ఆశీర్వచనలు పొందారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అమరలింగేశ్వర స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు

**గురజాల మేజర్ న్యూస్:** దైద గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి భక్తులు తెల్లవారుజామునుండే స్థానం ఆచరించి ఒత్తులు వెలిగించారు స్వామివారికి అభిషేకాలు కుంకుమార్చన తో భక్తితో ఆచరించారు ప్రతి సోమవారం లాగానే నాలుగోవ సోమవారం కూడా భక్తులు వేలాదిగా వచ్చి ఉన్నారు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థాన కమిటీ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు పోలీస్ లు బందోబస్తునిర్వహించారు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని పేరుగలపూడి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను టిడిపి నాయకులు పంపిణీ చేశారు .గ్రామంలోని కాజా కోటేశ్వరరావు కి మంజూరైన 64,928 రూపాయలు అంగిరేకుల సౌజన్యకు రూ.58,018 తాడిపోయిన సాంబశివరావు 35 541. రూపాయల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గోగం నాగేశ్వరరావు, టీ.శంకర్ ,ఎం.చిన్న, డి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## 58 వ గ్రంథాలయ వారోత్సవాలు

**క్రోసూరు, మేజర్ న్యూస్:** క్రోసూరు శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆ కార్యక్రమాలను శాఖ గ్రంథాలయ అధికారిని వీరాంజమ్మ పర్యవేక్షించారు. -58వజాతీయ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా కవులు వారి రచయితలు అనే అంశంపై విద్యా ర్థులకు అవగాహన కల్పించడం జరిగింది . ప్రధానోపాధ్యాయులు జి.పద్మావతి మాట్లాడుతూ పుస్తక జ్ఞానం తోపాటు లోకజ్ఞానం పొందా లంటే గ్రంథాలయాలు ద్వారా సాధ్యమవుతుంది అని అన్నారు. అనంతరము విద్యార్థులకు నీతి పద్యాలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రంథాలయాల వలన విద్యార్థులకు యువతకు కలిగే ప్రయోజనాలు ఎనలేనివ్వన్నారు. గ్రంథాలయాలను సభ్యుని ఉద్యోగం చేసుకునే ప్రతి విద్యార్థి పున్నతుడవుతారని స్పష్టం చేశారు. స్వతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైనదన్నారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం గ్రంథాలయ పుస్తక పఠనం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. విజ్ఞానం వినోదం ఉల్లాసమైన శక్తి వంచన లేకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలి అంటే చదువు ఒక ఆయుధం లాంటిదని అన్నారు. చదువు అభ్యసించ టంలో అలసత్వం విడనాటినప్పుడే ' సమాజానికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే ఘనత దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## అన్నదానం ఒక పవిత్ర సమర్పణ

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** అన్నదానం ఒక పవిత్ర సమర్పణ అని అన్నాన్ని వృధా చేయవద్దని, నిరుపేదల ఆకలి తీర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పెదకూరపాడులోని అంకమ్మ తల్లి దేవాలయంలో జరిగిన వన భోజనాల్లో ఆహారం మిగిలిన విషయాన్ని ఆలయ కమిటీ ప్రతినిధి కర్ణం శ్రీను జన చైతన్య సమితి బృందానికి మిగిలిన ఆహారము సేకరించి జన చైతన్య సమితి ప్రతినిధులు పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు శాంతి కాలనీకి తీసుకువెళ్లి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని పేదవారి ఆకలి తీర్చడంలో ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు ప్రతినిధులు చిమిలి అశోక్, బెజ్జం నాగేశ్వరరావు, షేక్ అన్వర్ తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ కార్యాలయ గ్రీవెన్స్‌కు 5 అర్జీలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపల్ కార్యలయంలో సోమవారం జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి మొత్తం ఐదు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు. అందులో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 1 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇంజనీరింగ్ విభాగము లో కొత్త కాలువలు నిర్మాణం చేయుట, రోడ్లు మరమత్తులు చేయుట, కొత్త పైపు లైన్ వేసి మంచి నీరు సరఫరా చేయాలని, ఉడా కాలనీ లో ఆట స్థలము ఏర్పాటు చేయుట, టౌన్ ప్లానింగ్ విభాగము లో సర్వే చేయించుట వంటి పిర్యాదు లు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు పంపించి వీలైనంత త్వరలో పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎం ఈ. పి. శ్రీకాంత్, మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, ఆర్వో రాంప్రసాద్, పలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కలుషిత త్రాగునీరు

### - రేట్ పేయర్స్ అసోసియేషన్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంలో మున్సిపల్ కార్పొరేషన్ తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి తెలిపారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశానికి ఓరుగంటి నారాయణ రెడ్డి హాజరై మాట్లాడారు. నగర ప్రజలకు నేరుగా శు ద్ధి చేసిన కృష్ణా నదీ జలాలను పైపు లైన్ ద్వారా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ సగానికి పైగా మంగళగిరి ఓపెన్ ఛానల్ నుండి కలుషితమైన నీటిని తీసుకుంటున్నారని, తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుండి 132 ఎం.ఎల్.డి, జాగర్లమూడి నుండి వచ్చే 10 ఎం.ఎల్.డి లతో కలిపి మొత్తం 142 ఎం.ఎల్.డి ల శుద్ధ జలాన్ని అందించలేకపోతున్నారన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్ల వద్ద పై కప్పులు కూలిపోయి పక్షులు, కోతుల కళేబరాలతో కుళ్లిపోయి కలుషితమైన నీటినే నగర ప్రజలకు అందిస్తున్నారు అన్నారు. నగర పరిధిలో గల 62 ఇ.ఎల్.ఎస్.ఆర్ లు, సంపులను ప్రతి నెలా శు భ్రపరచా లన్నారు. పనికిరాని 8 ఓవర్ హెడ్ ట్యాంకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. రేట్ పెయిర్స్ అసోసియేషన్



సభ్యులు కనపర్తి రాఘవరావు మాట్లాడుతూ డివిజన్లలోని సమస్యలను సచివాలయ ఏమినిటీస్ సెక్రటరీలకు గుర్తింపు కార్డులు ఉండాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నడ్డి విరిచేలా పన్నులు విధించి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు వల్లూరి సదాశివరావు, చావా శివాజీ, అందుగుల గోపి, వి. మోహన మురహరి రావు, ఆర్. రామ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయులకు ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుతో పాటు పదివేల రూపాయలు నగదు పొందటం అభినందనీయమని, తల్లిదండ్రులను చైతన్యపరిచి ఉర్దూ భాషను అభివృద్ధి చేయాలని అన్నారు. గత సంవత్సరం యు పి ఎస్ సి పరీక్షలలో ఉర్దూ విద్యార్థులు ఐఏఎస్ లుగా రాణించారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యం. టీ. ఏ నాయకులు సయ్యద్ ఇషాక్ హసన్ బేగ్ షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిదే గెలుపు కావాలి

**- 14కోట్ల పెట్టుబడులు చరిత్రలో రికార్డు- 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ పనులు -ఎమ్మెల్యే యరపతినేని**

మొదటి పేజీ తరువాయి

**మాచవరం, మేజర్ న్యూస్ :** వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ, ఎంపీపీ, జడ్పిటిసి టిడిపిదే గెలుపు కావాలని, 14 కోట్ల పెట్టుబడులు తీసుకురావడం చరిత్ర రికార్డు అని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మాచవరం మండలం, కొత్తపాలెం గ్రామం నందు మట్టయ్య – మంగమ్మ ల కుమారుడు కోటయ్య – నాగేశ్వరమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు జమ్మిగుంపుల నాగేశ్వరరావు – వర్ధనమ్మ లు నూతనంగా నిర్మించిన ధర్మసత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనీ మాట్లాడుతూ కొత్తపాలెం గ్రామం టిడిపికి పట్టున్న గ్రామం , కమ్యూనిటీ హాలుకు 50 లక్షలు మంజూరు చేశారని, పనులు జరుగుతున్నాయని ఇంకా అవసరమైన నిధులు కేటాయిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని మాచవరం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ యామిని రామారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ మీరా సాహెబ్ ,గ్రామ సర్పంచ్ గుదే రామారావు, మాజీ సర్పంచ్ జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాలపాటి మల్లయ్య, దున్నా చెన్నయ్య చౌదరి ,మండల తెలుగు యువత షేక్ అస్సాన్వలి, మండల జనసేన అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పసుపులేటి పూర్ణయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబయ్య, సైదయ్య, బ్రహ్మం, నియోజకవర్గ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు కావాటి కోటేశ్వరరావు, బడుగుల శ్రీను, సత్యనారాయణ రాజు గడిపూడి సైదయ్య, గడిపూడి శ్రీకాంత్, యరాశి నరేంద్ర పుసులూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక సోమవార పూజలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆఖరి కార్తీక సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో కార్తీక పూజలు నిర్వహించారు. దీంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, శ్రీమతి అనిత దంపతులు, పలువురు దాతలు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



# గంజాయి మహమ్మారిని కూకటివేళ్ళతో పెకలించాలి

మొదటి పేజీ తరువాయి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాలో గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో పెకలించి, నిర్మూలించడానికి పటిష్ట ప్రణాళికలు రూపొందించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక పోలీసు బృందాలను నియమించి, ఈగల్ టీం వారితో సమన్వయం చేసుకుంటూ గంజాయి విక్రయం, వినియోగం, సరఫరా చేసే వారిని కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుంటూరుకు చెందిన ఆళ్ల అనిల్ కుమార్, చింతల శ్రావణ చంద్ర, షేక్ రోషన్, షేక్ నజీర్ సల్మాన్, మాణిగి నేటి గురు మహారాజ్, మేడా రితేష్ అనువారులు బుడంపాడు బైపాస్ వద్ద గల అన్నపూర్ణ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఓపెన్ ప్లాట్స్ లో గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్,పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ వెంకట ప్రసాద్,ఎస్ఐలు ఎన్ ఎస్ ప్రసాద్, రెహమాన్, సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17 గ్రాముల ఎండిఎం మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయటంలో ప్రతిభను కనబరిచిన వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పద్ధతి మార్చుకోండి.. సమస్యలపై దృష్టి సారించండి

మొదటి పేజీ తరువాయి



అందించారు. గుంటూరు కి చెందిన సంతోషమ్మ , మేరీ, సుగుణమ్మ అక్కా చెల్లెళ్ళు తమ తండ్రి ఆస్తిగా ఇచ్చిన స్థలాన్ని అన్న మరో అక్క ఇద్దరు కలిసి తిరిగి తీసుకోవడానికి ఇబ్బందులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. గుంటూరులో నిలిచిపోయిన అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసి భవనాన్ని ప్రారంభించాలని, ఇటీవల మొంథా తుఫానులో పంటల నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందించాలని వివిధ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కు అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లు గంగరాజు, లక్ష్మీ కుమారి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజల నుండి వచ్చే అన్ని రకాల ఫిర్యాదులను వినడానికి, పరిశీలించడానికి, వాటిపై తక్షణ చర్యలు చేపట్టడానికి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేదికలో జిల్లా ప్రజలు ప్రత్యక్షంగా హాజరై తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులను ఎస్పీకి మరియు ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు వివరించగా వారు వాటిని ఏకాగ్రతగా విని తగిన చర్యల నిమిత్తం అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎస్పీ గారు మాట్లాడుతూ... సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా చట్టపరంగా పూర్తి చేయాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదును పూర్తిగా విచారించి, సమస్యను పూర్తిగా పరిష్కరించడం ద్వారా ప్రజలు మరలా పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో కుటుంబ సమస్యలు, ఆస్తి సంబంధిత తగాదాలు, భూ వివాదాలు, రుణ ఆర్థిక సమస్యలు, మోసపూరిత కేసులు, సామాజిక అసౌకర్యాలు, వ్యక్తిగత వివాదాలు వంటి పలు అంశాలకు చెందిన అనేక ఫిర్యాదులు అందాయని, వాటిని వెంటనే విచారణ చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు దారునికి తన ఫిర్యాదు యొక్క పురోగతి గురించి, సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (అడ్మినిస్ట్రేషన్) %+ఎ% రమణమూర్తి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, గుంటూరు వెస్ట్ డీఎస్పీ అరవింద్, సౌత్ డీఎస్పీ భానోదయ, %ూ+=ూ% సీఐ బిలాలుద్దిన్, ఇతర సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జీయర్ నిలయానికి విచ్చేసిన చిన్న జీయర్ స్వామి

మొదటి పేజీ తరువాయి

**వినుకొండ మేజర్ న్యూస్:** బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఉన్నటువంటి జీయర్ నిలయానికి పద్మభూషణ్ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఈరోజు నిలయానికి వచ్చారు ఆయన నిర్వాహకురాలు భవనాసి మల్లిక పరమపదోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక గురువు అయినటువంటి చిన్న జీయర్ స్వామి పాల్గొని మాట్లాడుతూ వినుకొండలో భువనాసి మల్లిక దైవ భక్తి సేవలో నిమగ్నమై ఎంతో సేవలందించారని ఎంతో అమోఘం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు చిన్న జీయరు స్వామి ఆశీర్వచనం పొందిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు లీలావతి మరియు వార్డు కౌన్సిలర్స్ షకీలా దస్తగిరి పీవీ సురేష్ బాబు నిలయంలో భవనాసి మల్లిక పరమపదోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై చిన్న జీయరు స్వామి ఆశీర్వచనలు పొందారు. కార్యక్రమంలో బావనాసి మల్లిక ప్రసాద్ బొగ్గవరపు ముత్తు శ్రీనివాసరావు స్వాతి అచ్యుత శ్రీధర్ బాబు శ్వేత భక్తులు శిష్యులు, ప్రజలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల నగర పంచాయతీ పరిధిలో అనధికార కట్టడాలను చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ వైవీఎల్ శివన్నారాయణ రావు హెచ్చరించినారు. కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది శనివారం పట్టణంలో అనధికార నిర్మాణాలను పరిశీలించడం జరిగినది వారికి నోటీసులు ఇచ్చుట మరియు ఇంటి ప్లానులు తీసుకునే విధంగా అవగాహన కల్పించుట జరిగినది. కమిషనర్ శివ నారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వము వారు ప్రస్తుతం అనధికార నిర్మాణాల గురించి 31- 8- 2025 నాటికి నిర్మించిన అన్ని అనధికార భవనములను క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం వారు బిల్డింగు పీనలైజేషన్ స్కీం ను అమలుపరిచి ఉన్నారని అదేవిధంగా 30-6- 2025 నాటికి ఉన్న అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం వారు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమును అమలు చేశారని తెలిపారు తదుపరి ఎటువంటి అనధికార నిర్మాణాలు చేపట్టుటకు వీలులేదని సంబంధిత టౌన్ ప్లానింగ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని అనధికార నిర్మాణాలపై కఠినమైన చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వం వారు ఇచ్చిన ఆదేశములను ఖచ్చితంగా అమలు పరచాలని తెలిపారు. ఈ మేరకు ప్లాన్ అనుమతులకు విరుద్ధంగా ఉన్న అనధికారం నిర్మాణాలను నిలుపుదల చేయటం జరుగుతుందని భవన యజమానులకు అనధికారకముగా నిర్మాణాలు కొనసాగించవద్దని ప్లాన్ అనుమతులు పొందిన తరువాతే భవన నిర్మాణాలు చేపట్టాలని తెలియజేశారు. నగర పంచాయతీ ప్రజలు అనధికార నిర్మాణాలను చేపట్టవద్దని తప్పనిసరిగా భవన నిర్మాణాల అనుమతి పొందిన తర్వాతే మాత్రమే భవన నిర్మాణాలను చేపట్టవలె నని సూచించారు.

# కష్టాల్లో ఉన్న కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

## - ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ శ్రీధర్ కు వినతి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** కష్టాల్లో ఉన్న కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని,కల్లు అమ్మకాలు దెబ్బతీస్తున్న బెల్ట్ షాపులు, నకిలీ మద్యాన్ని పూర్తిగా అదుపు చేయాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ కళ్ళు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సీ హెచ్ శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నరసింహమూర్తి, అధ్యక్షులు వాకా రామచంద్ర రావు మీడియాతో మాట్లాడుతూ కమిషనర్ గీత కార్మిక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. హామీ మేరకు సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కల్తీ మద్యం, బెల్ట్ షాపుల వల్ల కల్లు అమ్మకాలు లేక గీత కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గుడి, బడి, దేవాలయం, చర్చిలు అనికూడా చూడకుండా ఎక్కడపడితే అక్కడ 24 గంటలు మద్యం అమ్మకం వల్ల కల్లు అమ్మకాలు ఉండడం లేదని తెలిపారు. తమ వృత్తి ప్రమాదం అని తెలిసినా కుటుంబాలను పోషించుకోవడానికి అనాదిగా వస్తున్న కులవృత్తిని నేటికీ లక్ష మంది చేస్తున్నారని తెలిపారు. తాటికల్లు, తాటి బెల్లం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్య నిపుణులు, అనేకమంది శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి తెలిపారని తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా గీత వృత్తిని ఆధునికరించి, ప్రోత్సహించి, అభివృద్ధి చేసి గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి గీత కార్మికులకు మధ్య వారధిలా పనిచేయడానికి ఉన్న కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ పునరుద్ధరించాలని కోరారు. 2017 సంవత్సరంలో రద్దు చేసిన ఎక్స్గ్రేషియా పునరుద్ధరించాలని, ప్రమాదంలో చనిపోయిన, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చెట్టుకు పది రూపాయల చొప్పున చెల్లించుకుని గీత కార్మికునికి చెట్టుపై హక్కు కల్పించాలని కోరారు. ఈత వృత్తికి రక్షణ కల్పించి, వృత్తిలో ఉపాధి అవకాశాలు పెంచాలని, నీర, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గీత కార్మికులు తలరాతలు మారతాయని ఆశించారని, ఈ కాలంలో కల్లు అమ్మకాలు లేక వృత్తిలో బ్రతకలేక అవస్థలు పడుతున్నారని విన్నవించారు. రాష్ట్రంలో అనకాపల్లి, పరవాడ, శ్రీకాకుళం, అమలాపురం, రాజమండ్రి, ములకలపల్లి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో స్పిరిట్ తో కల్తీ మద్యం తయారుచేసే పరిశ్రమలుగా నడుస్తున్నాయని, వాటిపై సిబిఐ ద్వారా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఎక్స్ గ్రేషియా మరణించిన వారికి రూ.5లక్షలు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ. లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని కోరారు. కేరళ రాష్ట్రం వలె గీత వృత్తికి రక్షణ కల్పించాలని, కల్లు అమ్మకాలకు ఏ ఆటంకాలు కల్పించరాదని కోరారు. వృత్తిలో ప్రమాదాలు తగ్గించేందుకు సేఫ్టీ మేకులు ఇవ్వాలని కోరారు. కల్లు తెచ్చుకునేందుకు ద్విచక్ర మోటార్ సైకిల్ లు వృత్తి చేసే వారికే ఇవ్వాలని కోరారు. గీత కార్పొరేషన్ ను పునరుద్ధరించి, నిధులు కేటాయించి, గీత కార్మికుల సంక్షేమానికి పని చేయించాలని విన్నవించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఉన్న రాష్ట్ర తాటి బెల్లం ఫెడరేషన్ కు నిధులు కేటాయించి బెల్లానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్ర దేవుడు, సహాయ కార్యదర్శులు బొక్క చంటి, బి నాగేశ్వరరావు, ఎస్ అప్పారావు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీ ఢీకొని యువకుని దుర్మరణం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం కురగల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మంగళగిరి నగరంలోని కొప్పురావు కాలనీకి చెందిన మురాల సుందర యాండ్రూస్ (35) ర్యాపిడో బైక్ రైడర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం తన ద్విచక్ర వాహనం పై కురగల్లు నుంచి మంగళగిరికి వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం అదుపుతప్పి టిప్పర్ లారీ టైరు క్రింద పడ్డాడు. ఈ ఘటనలో టిప్పర్ లారీ టైరు అనిరుస్ తలపై ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం అనిరుస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శివాలయంలో ప్రసాదాలు పంపిణీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆఖరి కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నైకి చెందిన పినాకిల్ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి హాజరై ప్రసాదాల పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. పినాకిల్ విద్యాసంస్థలు చెన్నైలో విద్యార్థులకు మంచి విద్య అందిస్తూ విజయవాడలో కూడా బ్రాంచ్ ప్రారంభించి విద్యార్థుల బంగారు భవిష్యత్తును బాటలు వేస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బోగి కోటేశ్వరరావు, ఈవో ఎన్ గోపి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, బాపనపల్లి వాసు, పినాకిల్ విద్యా సంస్థల డైరెక్టర్ పీ సాయిరాం, జీఎం కరిముల్లా, సాయి రాజమౌళి, ఏజీఎంలు జింకా మల్లేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్, కాలేజి సిబ్బంది కె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి గీతాల పోటీలలో పాల్గొన్న జడ్పిహెచ్ఎస్ విద్యార్థినిలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు లోభాగంగా జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల విద్యార్థు నులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు.. గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలోని ఆరు ,ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థు నులు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దేశభక్తి గీతాల. పోటీల్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి తెలిపారు పోటీల్లో గెలుపొందిన విద్యార్థు నులకు బహుమతులను అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

# నూతక్కి లో రూ. 2,82,524 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం నూతక్కి లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కు ను టీడీపీ నాయకులు స్వయంగా భాదితుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు.గ్రామానికి కి చెందిన వల్లూరి లీలావతి కి మంజూరైనా రూ. 1,21,226 లు, షేక్ కరిముల్లా కు రూ. 90,188 లు, మోదుగుల ధనలక్ష్మి కి రూ.35,569 లు, అన్నపురెడ్డి శివారెడ్డి కి రూ. 35,541 ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వివిఎస్ఎల్ఎన్ ప్రసాద్, వల్లూరు వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి రవీంద్రారెడ్డి,గుర్రపుశాల శ్రీనివాసరావు, నాయుడు తిరుమలరావు, గుంటూరు సుధీర్, మొక్కపాటి మహేష్, కంచర్ల ధనుంజయరావు,కంచర్ల రమేష్, జాల రమేష్,సయ్యద్ జాఫర్, సయ్యద్ కరిముల్లా,ముజీబ్,సుభాని, రాచర్ల వెంకట సురేష్, మారెళ్ల చైతన్య తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా పడిపూజ మహోత్సవం




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా పడిపూజ మహోత్సవం జరిగింది. స్వామివారికి అభిషేకాలను ఆలయ అర్చకులు రవి రాజా ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవమును నిర్వహించారు. పడిపూజ మహోత్సవమునకు అయ్యప్ప స్వాములు,శివ స్వాములు భవానీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బాలల హక్కుల వారోత్సవాల సమావేశం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బాలల హక్కుల వారోత్సవాల సమావేశం జరిగింది. సమావేశంలో కిషోరి బాలికల విద్యా వివరాలు, కిషోరి బాలికల వివాహ స్థితిలో పోషణ గల పిల్లల వివరాలు, అనాథ మరియు సాక్షిక అనాథ పిల్లల వివరాలు, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు లేని బాలల వివరాలు, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని మొదటి మరియు మూడవ శుక్రవారం బాలల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీ సమావేశం. జరగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, సిడిపిఒ కే.సరిత డిసిపిఓఎన్. విజయ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ కోటేశ్వరరావు, సూపర్వైజర్స్ ఎం. భవాని, ఎం.వాణి, మహిళా సంరక్షణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

**తెనాలి మేజర్ న్యూస్ :** కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు ఆధ్వర్యం లో కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ కవులు దేవిశెట్టి కృష్ణారావు, జల్లి గంటయ్య,కోట లీలా కృష్ణ, విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్ పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యతను, చదువుకు ఉన్న విలువను తెలియజేసెలా కవిత్వం పాటలు, పద్యాల ద్వారా విద్యార్థులకు బోధించారు. మస్తిష్కానికి పుస్తకానికి వారధులు గ్రంథాలయాలని గ్రంథాలయ ప్రాముఖ్యతను తెలుసుకుంటూ పుస్తక పఠనం అలవాటుగా చేసుకుంటే మనలోని భావాలను కవితల ద్వారా పాటలు పద్యాల ద్వారా తెలియచేయవచ్చు అన్నారు. చదువుకుని మంచి ఉన్నత స్థానంలో ఉద్యోగాలు చేస్తున్న ఎందరో ప్రముఖులు కవులుగా రాణిస్తున్నారని తెలిపారు. భాషపై పట్టు సంపాదించాలంటే ఎక్కువగా పుస్తకాలు చదివే అలవాటు ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు సంపాదించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా జీవించాలని తన్నీరు శివశంకర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పద్యాలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రంథాలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి, స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు మరియు గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత అభినందించారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, చల్లగాలి శ్రీదేవి, రఘునాధరావు, విజయ్,హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## - డీఎస్పీ జనార్ధనరావు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టా రు. డీఎస్పీ బి జనార్ధనరావు, అర్ అండ్, రవాణా శాఖ, పట్టణ సీఐ లు సోమవారం పట్టణంలోని పలు ప్రాం తాల్లో పర్యటించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందించనున్నారు. బస్టాండ్, చెంచుపేట లోని ఉమేశ్ చంద్ర విగ్రహం సెంటర్, ఫ్లై ఓవర్ వద్ద తదితర ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు కమిటీ చర్యలు చేపట్టనుంది. అనంతరం పుట్ పాత్ లపై అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నవారిని కలిసి ప్రజల కు ఇబ్బందులు కల్గించవద్దని హెచ్చరించారు. పట్టణంలోని పుట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించరాదని ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ సీఐలు మల్లిఖార్జునరావు, రాములు నాయక్, సాంబశివరావు, ఎస్ఐ ప్రకాశరావు ఉన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి

## - ఎస్ఐ ఎస్.వెంకట రవి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** తెనాలి టు విజయవాడ రహదారిలో అతివేగంగా వెళుతున్న వాహనదారులకు దుగ్గిరాల ఎస్ఐ ఎస్.వెంకట రవి కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనదారులు అతివేగంగా వెళ్ళరాదని అతివేగంగా వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని వాహనదారుల ను హెచ్చరించారు. వాహనదారులు సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్ల మీద వాహనాలను నిలుపురాదని, ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రజలకు ప్రయాణికులకు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే అపరాధ రుసుము ను వసూలు చేయడం జరుగుతుందని ఎస్ఐ.ఎస్ వెంకట రవి అన్నారు.

# నేడు పట్టణంలో విద్యుత్ కోత

**తెనాలి మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా పట్టణంలోని సుల్తానాబాద్, వడ్డెర కాలనీ, ఆలపాటి నగర్, సరళానగర్ ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ కోత ఉంటుందని ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమ గోమాంసం రవాణా మాఫియా పై చర్యలేవి

### - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకుడు లోకం భాస్కరరావు

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** విశాఖ కేంద్రంగా ఆంధ్రాలో 1,89 కేజీల గో మాంసం అక్రమ రవాణా చేస్తున్న మాఫియా. పై చర్య లేవని. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకుడు లోకం భాస్కరరావు ప్రశ్నించారు. గో మాంసం అక్రమ రవాణా చేస్తున్న మాఫియాను పోలీసులు పట్టుకున్నప్పటికీ, సనాతన ధర్మ రక్షకుడు గోమాత సంరక్షుడు మౌనంగా ఉన్నారెందుక నీ లోకం ప్రశ్నించారు.

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు లోపాల్గొన్న భక్తులు మహిళలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల. మండలం లోని పలు గ్రామాల్లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం భక్త శ్రద్ధలతో. ఆలయాల్లో మహిళలు బారులు తీరారు... భక్తి శ్రద్ధలతో మహిళలు తెల్లవారుజాము నుండి గణపతి పూజిత ప్రారంభించి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, పుష్పాభిషేకాల తో శివలింగాల ను పూల తో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులు మహిళలు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వచ్చి న భక్తులకు తీర్థప్రసాద్ తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అవగాహన సదస్సులను ఉపయోగించుకోవాలి




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** అవగాహన సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కోరారు. స్థానిక ఎన్జీవో కాలనీ సుప్తర్షి ఆశ్రమంలో సోమవారం అర్బన్ - 2 సెక్టార్ పరిధి కి అవగాహన సదస్సు జరిగింది. ఐ టి సి ఎం ఎస్ కె, ఫినిష్ సొసైటీతో పాటు ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఐటిసి ఎమ్మెస్ కే ఫినిష్ సొసైటీ రూపొందించిన ఐఇసి పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శిక్షకులు శ్రీవాణి, ఐ టి సి ప్రతినిధులు ఆదర్శ, ఫినిషింగ్ సొసైటీ మేనేజర్ కేవీ నారాయణ, AWWS, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో కార్తీక దీపోత్సవం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** కార్తిక మాసం సందర్భంగా స్థానిక విజ్ఞాన్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సోమవారం కార్తీక్ దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాని విజయవంతం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా వి అనురాధ కార్తీక మాసం విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగులతో రూపొందించిన శివలింగం తదితర ప్రతిమలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ న్యాయ సలహా కేంద్రం ప్రారంభం

### - ఎమ్మెల్యే యరపతినేని





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మాచవరం గ్రామంలోని జీకే స్కూల్ వద్ద, "మాచవరం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో" ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ (కుటుంబ న్యాయ సలహా కేంద్రం)ను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభించటం జరిగింది. ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ జెండర్ రిసోర్స్ సెంటర్లో కుటుంబ న్యాయ పర సంస్థలు పరిష్కారానికి ముఖ్యంగా మహిళల భద్రతా విషయం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వం నకు ఎన్డీఏ ప్రభుత్వానికి తేడా ఉందన్నారు. గురజాల నియోజకవర్గంలో శ్రీ శక్తి కార్యక్రమం విజయవంతమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ప్రశంసలు తెలిపారు అన్నారు. 5000 మందితో చేస్తారు అనుకుంటే 35 వేల మంది మహిళలతో రాష్ట్రస్థాయి ప్రోగ్రాం లాగా చేశారని, నియోజకవర్గంలో ఏ ప్రోగ్రాం చేసిన సక్సెస్ అవుతుందని వారు అభినందించారన్నారు. నియోజకవర్గంలో జిల్లా సమైక్య దగ్గర నుండి మండల గ్రామ సమైక్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నారన్నారు. అధికారులు బాగా పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వం గుర్తిస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు సమైక్య మహిళలు ఘన స్వాగతం పలికారు. కుటుంబ న్యాయ సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే యరపతినేని నీ, జిల్లా అధికారులను మండల సమైక్య, గ్రామ సమైక్య మహిళలు సన్మానించారు. జక్కుల కృష్ణ కుటుంబం ఎమ్మెల్యే యరపతినేని బొకేతో, శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి రాజప్రతాప్, డి ఆర్ డి ఏ డి పి ఎం, హెచ్డి మల్లేశ్వరి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు కోయ రజనీ కుమారి, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ మీరా సాహెబ్, ఎన్నార్టీ, పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎడ్లపల్లి రామారావు, మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు, మండల తెలుగు యువత షేక్ అస్సాన్వలి, సొసైటీ అధ్యక్షులు పసుపులేటి పూర్ణయ్య, పి. రామయ్య, మాజీ మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు కె . స విరి బాబు, మాజీ సర్పంచ్ మాబువలి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు కే కోటేశ్వరరావు, య రాశి నరేంద్ర, రాగిడి చిన్నోడు, ఏపిఎంలు బాలస్వామి, ఎం అమర్, కే కే రవి, సీసీలు, మండల గ్రామ సమైక్య అధ్యక్షులు వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులకు అండగా ఐద్వా నిలుస్తుంది

### - ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో పలకలూరు రోడ్డులో గల మామిడి తోటలో వనభోజనాల కార్యక్రమం జరిగింది. మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక పనిలో అలిసిపోతూ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులతో సతపతమవుతు ఉండే మనం ఈ వనభోజనాల కార్యక్రమంలో ఆనందంగా గడపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విధంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు మహిళా సంఘం మహిళల సమస్యల మీద నిరంతరం పోరాడుతున్న ఐద్వా సంఘంలో ప్రతి ఒక్కళ్ళు సభ్యులుగా ఉండాలని మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హింసను అరికట్టటానికి మహిళలంతా ఏకం కావాలని మహిళలకు ఉన్న హక్కులను కాపాడుకోవాలన్నారు. ఐద్వా నగర కమిటీ 15 మందితో ఏర్పాటు చేయటం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా టీ.రాధ ఏ.కళ్యాణి నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు కే శ్రీనివాస్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.రమణ ,జన విజ్ఞాన వేదిక నాయకులు ఎండి అక్బర్, ప్రజాశక్తి డెస్క్ ఇన్చార్జ్ బి.సుధాకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్. పద్మ అనురాధ, స్వాతి, షకీలా, ఎమ్మార్ దేవి, ఫాతిమా, నూర్జహాన్, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీలో రోడ్డు ప్రమాదం కలిచివేసింది

- కేంద్రంతోపాటు సౌదీ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి
- 45 మంది మృత్యువాత పడటంపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ తీవ్ర దిగ్భ్రాంతి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సౌదీలో రోడ్డు ప్రమాద ఘటనపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పవిత్ర హజ్ యాత్రకు కుటుంబాలతో కలిసి సంతోషంగా బయలుదేరిన వారు మధ్యలోనే విగతజీవులుగా మారడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 45 మంది హైదరాబాద్ వాసులే కావడం, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలను విషాదంలో ముంచెత్తిందన్నారు. మృతుల్లో 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ లోని నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది మృత్యువాత పడ్డారని, ఇది తనను కుంగదీసిందని ఆవేదన చెందారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వంతోపాటు సౌదీ ప్రభుత్వం కూడా అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు. మృతి చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. తమ కుటుంబ సభ్యులు, ఆప్తులను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న వారికి తమ ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ను హత్య చేసిన నిందితులు వెంటనే అరెస్టు చేయాలి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** విజిలెన్స్ అధికారి కుమ్మరి సతీష్ కుమార్ హత్యకు నిరసనగా ఏపీ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ల బసవేశ్వర రావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బీసీ సంఘాలు పాల్గొన్నారు. సతీష్ కుమార్ హత్య చేసిన నిందితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సతీష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐకి అప్పగించి న్యాయం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పొరళ్ళ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు, యువజన అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుబ్బారావు, చింతగుంట్ల కాశయ్య, వరికల్లు నాగమల్లేశ్వరరావు, నిడిమోలు లక్ష్మణ్, చిరతన గండ్ల భూలక్ష్మి, ఇందుర్తి వాసంతి, పారెళ్ళ అనిత, బీసీ నాయకులు అంగిరేకుల వరప్రసాద్, దేవళ్ళ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం అందించారు.

## నూరు శాతం పన్నులు వసూలు చేయాలి

### - మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు



**తెనాలి మేజర్ న్యూస్ :** ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను బకాయిలను నూరు శాతం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లోసోమవారం వార్డు పరిపాలన కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పురపాలక సంఘ పరిధిలో ఇంకా ఎంత మేరకు పనులు బకాయిలు ఉన్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి పన్ను మరియు నీటి పన్ను బకాయిలవసూలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా సకాలంలో పనులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఆయా వార్డు ల పరిపాలనా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ప్రజా దర్బార్ కు 111 వినతులు స్వీకరణ



**నరసరావుపేట, మేజర్ న్యూస్:**పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ %దీ%.కృష్ణా రావు అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించారు.ఈ పరిష్కార వేదికలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం తదితర సమస్యలకు సంబంధించిన 111 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు.దాచేపల్లి పట్టణమునకు చెందిన ఒక స్త్రీ టైలరింగ్ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు, తన పెద్ద కుమార్తె ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అదే ఊరికి చెందిన ఇద్దరి ఆడవారి వద్ద 25,000 రూపాయలు, 2,50,000 రూపాయలు రెండు రూపాయల వడ్డీకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిరువురూ రెండు రూపాయలు వడ్డీ కాదని ఒకరు, పది రూపాయిలు వడ్డీ అని, మరొకరు 15 రూపాయలు వడ్డీ అని చెప్పగా, ఫిర్యాది గత్యంతరం లేక ఒప్పుకున్నట్లు, వారిరువురికి వారు చెప్పిన వడ్డీ ప్రకారం వడ్డీ చెల్లిస్తున్నట్లు, ఫిర్యాది ఆర్థిక పరిస్థితి బాగోలేక ఒక నెల వడ్డీ కట్టలేక పోతే ఇంటి మీదకు వచ్చి తిట్టి డబ్బులు కట్టండి అని దాడి చేసినట్లు,దాడి తరువాత పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోగా ఫిర్యాదిని , ఇద్దరు మహిళలను మందలించి పంపినట్లు, టైలరింగ్ కు సంబంధించిన లైనింగ్ లు,ఫాల్స్ తీసుకోవడానికి బజారుకు వెళుతున్నప్పుడల్లా వారిరువురు నోటికి వచ్చినట్లు తిడుతున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రొంపిచర్ల గ్రామం నందు గల శ్రీ వెంకటేశ్వర డైరీ హద్దులలో ప్రస్తుతం సంగం డైరీ వారు పనిచేస్తున్నట్లు, డైరీని పూర్తిగా ఓపెన్ చేసిన తర్వాత పైపుల ద్వారా వేస్ట్ వాటర్ ను వాగులోకి వదలడానికి పైపులు వేసినట్లు, వేస్ట్ వాటర్ వాగులోకి విడుదల చేసినట్లయితే ప్రజలకు మరియు వారి పశువులకు హాని జరుగుతుందని, పశువులు ఆ నీరు త్రాగే ప్రమాదం ఉండటంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు రావచ్చునని, అదనంగా భవిష్యత్తులో ఈ పైపుల ద్వారా రసాయనాలు కూడా వదిలే అవకాశం ఉండటం తో వాగులోకి వేస్ట్ వాటర్ విడుదల చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని రొంపిచర్ల గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. మరో ఫిర్యాదులో పిడుగురాళ్ల పట్టణానికి చెందినటువంటి ఫిర్యాది హొటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు, ఇటీవల ఫిర్యాది తన యొక్క హొటల్ ను అభివృద్ధి చేసుకునే క్రమంలో హొటల్ నిర్మాణం మరియు హొటల్ యొక్క డిజైనింగ్ ఇంటర్నల్ వర్క్ కొరకు ఫిర్యాదుకు తెలిసిన తన స్నేహితుడి ద్వారా హైదరాబాద్ నగరం నందు ఇంటీరియల్ వర్క్స్ చేసే వారిని సంప్రదించగా తను మరియు అతని కంపెనీ ఇంజనీర్ ఇద్దరు కలిసి ఫిర్యాది హొటల్ ను చూసి కావలసినవి అన్నీ నోట్ చేసుకొని ఫిర్యాదు యొక్క హొటల్ పని పూర్తి చేయుటకు 31,50,000 రూపాయలు ఫిర్యాదుతో కాంట్రాక్టు కుదుర్చుకొని ఈ పూర్తి వ్యవహారం అంతయు అగ్రిమెంట్ ప్రకారం రెండు నెలలు గడువు లోపు పని అంతా పూర్తి చేస్తామని ఒప్పందం కుదుర్చుకొని అడ్వాన్సు గా 22,50,000 రూపాయలు వారికి ఇచ్చినట్లు, ఫిర్యాది కాంట్రాక్టు కుదుర్చుకున్న ఒక వారం చిన్న చిన్న పనులు మొదలుపెట్టి వారు హైదరాబాద్ వెళ్ళినట్లు, పని ఆలస్యం అవుతుందని ఫిర్యాది ఎన్నోసార్లు వారిరువురికి ఫోన్ చేయగా ఫిర్యాదు ఫోన్ లిఫ్ట్ చేయనట్లు, అగ్రిమెంట్ టైం పూర్తయిందని ఫిర్యాదు వారికి తెలియపరిచిననూ ఎటువంటి సమాధానాలు ఇవ్వకుండా ఫిర్యాది వద్ద డబ్బులు తీసుకొని ఉద్దేశపూర్వకంగా మోసం చేసినందుకు గాను చట్టపరమైన న్యాయం కొరకు ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. అలాగే సత్తెనపల్లి మండలం అబ్బురు గ్రామానికి చెందిన ఫిర్యాది వద్ద నుండి చిత్తూరు నందు నివాసం ఉంటున్న వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని మూడు దఫాలుగా 6,60,000 రూపాయలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా కాలయాపన చేస్తే ఫిర్యాదుని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, ఫిర్యాది ఉద్యోగం ఎందుకు ఇప్పించమని అడిగితే మీ డబ్బులు నీకు ఇస్తాను అని నమ్మబలికించి AXIS BANK కు సంబంధించిన రెండు చెక్కులు ఇచ్చి విత్ డ్రా చేసుకోమని చెప్పినట్లు సదరు ఆ చెక్కులను బ్యాంకు నందు సంప్రదించగా ఆ ఖాతాలో డబ్బులు లేనట్లు తెలిపినట్లు, కావున ఉద్దేశపూర్వకంగా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినందుకు అతని పై గాను చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఫిర్యాది డ్వాక్రా గ్రూప్ యానిమేటర్ గా పనిచేస్తున్నట్లు, ఆమెకు చిలకలూరిపేట లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు అకౌంట్ ఉన్నట్లు,ఫిర్యాది ఖాతా నుండి 99,500 రూపాయలు వేరే ఖాతా కు బదిలీ అయినట్లు బ్యాంక్ వారు తెలిపినట్లు, కావున తన ప్రమేయం లేకుండా వేరే ఖాతాకు బదిలీ అయిన విషయం గురించి విచారణ చేసి న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) సంతోష్, కు వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

## ఈ నెల 20, 21, 22 తేదీల్లో నగరంలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం-కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తక్కెల్లపాడులోని గుంటూరు నగర పాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్ కి వెళ్లే ప్రధాన పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తుల కోసం ఈ నెల 20వ తేదీ ఉదయం నుండి హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ పాయింట్ ని నిలిపి వేయడం జరుగుతుందని, దీని వలన 20 నుండి 22వ తేదీ వరకు నగరంలో త్రాగునీటి సరఫరాకి అంతరాయం కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ లో ఏర్పడిన పైప్ లైన్ లీకు వలన త్రాగునీటి వృధా జరుగుతుందని, లీకు మరమత్తు అత్యవసరమన్నారు. మరమత్తు పనుల వలన నగరంలోని నెహ్రూ నగర్, శారదా కాలనీ, వసంతరాయపురం, హెచ్ఎల్ఆర్, హనుమయ్య నగర్, స్తంభాల గరువు, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డ్, బిఆర్ స్టేడియం, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, కెవిపి కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, తారకరామ నగర్ రిజర్వాయర్ల పరిధిలో 20వ తేదీ నుండి 22వ తేదీ ఉదయం వరకు త్రాగునీటి సరఫరా జరగదని, 22వ తేదీ సాయంత్రం పాక్షికంగా, ఆదివారం ఉదయం నుండి యధావిధిగాసరఫరా జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలు గుంటూరు నగరపాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

## ఎస్సీ వర్గీకరణ పై సమీక్ష జరిపిన డా. గోదా జాన్ పాల్



**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల మండలం విజయపురిసౌత్ మాత సరోవర్లో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు డా.గోదా జాన్ పాల్ ఎస్సీ వర్గీకరణ పై స్థానిక మాలమహానాడు కమిటీతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీ కరణ వల్ల తెలుగు రెండు రాష్ట్రాలలోని మాలలు అన్ని రకాలుగా నిర్వీర్యం అ య్యారన్నారు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాలలోని మాలలంతా ఏకత్రాటి పైకి వచ్చి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే రా ష్ట్రంలోని ప్రతి గ్రామంలో మాల మహానాడు నూతన కమిటీలను ఇన్చార్జులు త్వరగా నియమించాలని తెలిపారు. రాష్ట్రంలోని మాలల అభివృద్దే ధ్యేయంగా మాల మహానాడు అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతర ం డాక్టర్ గోదా జాన్ పాల్ ను స్థానిక మాల మహానాడు కమిటీ వారు శాలువా లతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో మాల మహానాడు నియోజ కవర్గం ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు, స్థానిక అ ధ్యక్షులు చింతమల్ల యాకోబు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, ఉపా ధ్యక్షులు చింతమల్ల చెన్నకేశవరావు, ట్రెజరర్ రుద్రపాటి ధనుంజయరావు, సంఘం పెద్దలు రవికుమార్, సభ్యులు దార్ల రంజిత్ కుమార్, అందె రాంబాబు పలువురున్నారు.

## శైవ క్షేత్రాలలోభక్తులతో చివరి సోమవారం కళకళ



**మాచవరం మేజర్ న్యూస్ :** శ్రీ భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం మోర్జంపాడు కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా మోర్జంపాడు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు, దీపారాధనలు నిర్వహించడం జరిగినది. రాజనాల మణికంఠ, యలగాల నరసింహారావు మీనాక్షి రైస్ ఇండస్ట్రీస్ భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయుట జరిగినది అని దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలు తెలియజేసినారు. భక్తులందరికీ శ్రీ భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి అనుగ్రహ ప్రసాద సిద్ధిరస్తు. అమ్మవారు కి, స్వామివారి అలంకరణ చేశారు. మండలంలోని మాచవరం శివాలయం, పిన్నెలి శివాలయం, కొత్తపాలెం శివాలయాల్లో చివరి సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం మాచవరం శివాలయంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ధర్మకర్తలు వంకాయల కాశీ విశ్వనాథం, వంకాయల రమేష్ లు తెలిపారు.

## పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 20 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 7, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగం 3, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## పత్తి రైతులు దళారులను ఆశ్రయించ వద్దు నాణ్యమైన పత్తికి మద్దతు ధర లభిస్తుంది

### పత్తి కొనుగోలును పరిశీలించిన మండల అధికారుల బృందం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పత్తి రైతులు దళారులు ఆశ్రయించకుండా నిబం ధన ప్రకారం నాణ్యమైన పత్తికి మద్దతు ధర లభిస్తుందని మండల అధికార బృందం తెలిపింది. సోమవారం మండల రెవెన్యూ అధికారి కె యస్ చక్రవర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాస రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి లు, పట్టణంలోని లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీ నందు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు చేస్తున్నటువంటి పత్తి అమ్మకాలను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.8,110 ల చొప్పున రైతుల నుండి ప్రత్తిని కొనుగోలు చేస్తారని తెలియజేశారు. కాబట్టి పత్తి రైతు దళారులను ఆశ్రయించకుండా తమ నాణ్యమైన ప్రత్తిని సీసీఐ వారికి మద్దతు ధరకు అమ్ముకోవచ్చన్నారు. కాబట్టి రైతులు తమ పత్తి పంటలో అధిక తేమ లేకుండా ఆరబెట్టి, ఎటువంటి ఇతర పదార్థాలు కలవకుండా, గుడ్డి ప్రత్తి, రంగు మారిన పత్తి కాయలను వేరుచేసి శుభ్రమైన పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తెచ్చుకోవాలని సూచించారు. సీసీఐ వారి కొనుగోలు కేంద్రాలు సోమవారం నుండి శుక్రవారం వరకు మాత్రమే నడుస్తాయన్నారు. సెలవు దినాలలో ప్రత్తి కొనుగోలు జరగవనీ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పత్తి రైతు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి అక్కడ గ్రామ వ్యవసాయ సహాయకులతో తమ వివరాలను సీఎం యాప్ లో నమోదు చేయించుకోవాలన్నారు. సీఎం యాప్ లో వివరాలను నమోదు చేయించుకున్న రైతు తన ప్రత్తి పంటను సీసీఐకి అమ్ముటకు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ లో తనకు ఇష్టమైన కొనుగోలు కేంద్రాన్ని (జిన్నింగ్ మిల్లు) మరియు పంటను తీసుకువచ్చే తేదీని ఎంపిక చేసుకోవాలన్నారు. పై విధంగా ఈ – క్రాపు, సీఎం యాప్, కపాస్ కిసాన్ యాపులలో స్లాట్ బుకింగ్ అయిన రైతు తన ప్రత్తి పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే సిసిఐ వారు కొనుగోలు చేస్తారని తెలియజేశారు. కావున ప్రతి రైతు దళారులను ఆశ్రయించకుండా తమ పత్తి పంటను సీసీఐ కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధర పొందుకోవాలని సూచించారు. వారితోపాటు రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ శాఖల సిబ్బంది ఉన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** నవంబర్ 23, 24 తేదీల్లో తాడేపల్లి లో జరిగే సిఐటియు జిల్లా మహాసభ సభలనుజయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కార్మికులను కోరారు. దుగ్గిరాలలో షాదీ ఖానా లో జరిగిన సిఐటియు మండల మహాసభలో లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మికు వ్యతిరేక విధానాల కు నిరసనగా కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని. ఉపసంహరించు కోవాలని, ఎన్నికలకు ముందు వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలంలో కార్మికులకు సంబంధించి ఏ సమస్యను పరిష్కరించలేదన్నారు. కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు చేపడుతుందని ఆయన విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని ,హామీలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిఐటియు జిల్లా 11వ మహాసభ లు తాడేపల్లి లోజరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు. సభలో నూతన కమిటీ కన్వీనర్ గా జి.శ్రీనివాసరావు, కో కన్వీనర్ గా జయపాల్ కోటేశ్వరరావు సభ్యులుగా జకరయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి. బాలరాజు, స్టాలిన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# చదువు జీవితాలను మార్చేస్తుంది

- బాగా చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారు
- దాచేపల్లి లో గురుకుల పాఠశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే యరపతినేని
- త్వరితగతిన మౌలిక వసతులు కల్పించాలంటూ అధికారులకు ఆదేశం



మహత్మ జ్యోతి రావు పూలే పాఠశాల లో విధ్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న యరపతినేని



మోడల్ స్కూల్ లో పరిశీలిస్తున్న యరపతినేని, అధికారులు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** చదువు మాత్రమే జీవితాలను మార్చేస్తుందని.. బాగా చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విధ్యార్థుల నుద్దేశించి సూచనలు చేశారు.గురుకుల పాఠశాలల సందర్శన లో భాగంగా సోమవారం దాచేపల్లి పట్టణంలోని మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిరావు పూలే బిసి పాఠశాల,కేసానుపల్లి కస్తుర్భా గాంధీ బాలికల పాఠశాలలను గురజాల ఆర్డివో మురళి తో కలిసి యరపతినేని సందర్శించారు.ఈ నెల 12 వ తేదీ గురజాల ఆర్డివో కార్యాలయం లో రెసిడెన్షియల్ పాఠశాలలపై జరిగిన సమీక్షా సమావేశం లో తీసుకున్న నిర్ణయాలకనుగుణంగా పాఠశాలలను పరిశీలించి మౌలిక వసతులు పరిశీలించారు.అధేవిదంగా పాఠశాలల్లోని సమస్యలను అయా ప్రిన్సిపాల్స్ ను ఆడిగి తెలుసుకున్నారు. కావలసిన నిధులను కేటాయించటం జరిగిందని, అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన కావలసిన మౌలిక వసతులు కల్పించాలంటూ ఆదేశాలు జారీచేశారు.అధేవిదంగా మహాత్మా జ్యోతిరావు పూలే బిసి పాఠశాల ను సందర్శించిన ఎమ్మెల్యే యరపతినేని అక్కడ విద్యార్థులు నుద్దేశించి మాట్లాడారు. 2014-19 హయాంలో మా ప్రభుత్వం లోనే ఈ పాఠశాల ను మంజూరు చేయటం జరిగిందని, సమీక్షా సమావేశం సమయం లో పాఠశాల ప్రిన్సిపాల్ 450 మంది విద్యార్థులు అడ్మిషన్లకు వచ్చారని, పాఠశాల గదులు లేకపోవడం తో కేవలం 250 మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇచ్చామని తన దృష్టికి తీసుకువచ్చారని, నూతన భవనాల నిర్మాణానికి స్థలం చూడాల్సిందిగా అధికారులను ఆదేశించటం జరిగిందని, మోడల్ స్కూల్ దగ్గర ఐదు ఎకరాలు కేటాయించి త్వరితగతిన నూతన భవనాల నిర్మాణం చేపడతామని యరపతినేని విద్యార్థులకు హామీ ఇచ్చారు.విద్యా రంగం అభివృద్ధికి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కావలసిన వసతులు కల్పిస్తామన్నారు.జీవితాలను మార్చగలిగేది ఒక్క విద్య కు మాత్రమే ఉందంటూ ప్రముఖ గూగుల్ కంపెనీ సిఇవో సుందర్ పిఛాయ్ గురించి వివరించారు.అతి సామాన్య కుటుంబానికి చెందిన సుందర్ పిఛాయ్ కేవలం చదువు వలన మాత్రమే ఉన్నత స్థాయికి ఎదిగారని, విద్యార్థులు ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అర్డివో మురళి తో పాటు దాచేపల్లి తహశీల్దార్ గోగిసాని శ్రీనివాసరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్, మహాత్మా జ్యోతిరావు పూలే బిసి పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, కస్తుర్భా గాంధీ ప్రిన్సిపాల్ అరుణ, నాయకులు బెల్లంకొండ భారతి బద్రీ, అక్కినపల్లి బాలయ్య,తంగెళ్ళ శ్రీనివాసరావు, తోట వెంకటేశ్వర్లు,నర్రా పుల్లయ్య, పగడాల భాస్కరరావు, గోళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 గురించి న్యాయ విజ్ఞాన సదస్సు




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం 2007 గురించి పిడుగురాళ్ళ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి ప్రవళిక ఆధ్వర్యములో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 గురించి న్యాయ అవగాహనా సదస్సు నవంబర్ 17 న సోమవారం స్థానిక శ్రీ సాయి వృద్ధా ఆశ్రమం, పిడుగురాళ్ళ నందు నందు నిర్వహించడం జరిగినది. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు న్యాయమూర్తి సమాజానికి, దేశానికి ఎంతో సేవ చేసినటువంటి పెద్దలు వృద్ధాప్యంలో సరైన ఆదరణ లేక ఇబ్బందులు పడుతూ ఉండటం బాధాకరమని, ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను సంరక్షించుకోవడం చట్టపరమైన బాధ్యతని, ఆ బాధ్యతను విస్మరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని చెప్పారు. అలాగే ఎవరైనా వృద్ధుల పట్ల అనుచితంగా ప్రవర్తించినా ఇతరత్రా వేధించిన వారిపైచట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు గల న్యాయ పరమైన హక్కులు, చట్టాలను గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ సెక్రటరీ కె వెంకటేశ్వర్లు, ప్యానెల్ న్యాయవాది జి రమేష్, పిడుగురాళ్ళ పట్టణ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పి హనుమంతరావు, పిడుగురాళ్ళ పట్టణ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ పి నవ్య, వర లీగల్ వాలంటీర్ వడ్లమూడి నాగార్జున, శ్రీ సాయి వృద్ధా ఆశ్రమం అధ్యక్షులు ఏ లక్ష్మి నరసింహమూర్తి, ఆశ్రమం వయోవృద్ధుల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి టి.ప్రవళిక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీస్ వారు 2023, 2024, 2025 సంవత్సరం లో పోగొట్టుకొనియున్న బాదితుల సెల్ ఫోన్ లను కనుగొని బాధితులకు మొత్తం 10 సెల్ ఫోన్ లను వారికీ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బాధితులు పల్నాడు జిల్లా ఎస్పీ కి, పిడుగురాళ్ల సీఐ వెంకట్రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## రిలైబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** పేదలకు తోచిన సాయం చేయటం ప్రతి ఒక్కరి భాద్యతని, అది మానవతా దృక్పదాన్ని తెలియజేస్తుందని నల్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం చౌడవరం గ్రామంలోని సీఆర్ నగర్ ప్లాట్స్‌లో రిలైబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పేదలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి, పేదలకు సహాయ సహకారాలను అందిస్తే సమాజంలో పేదరికంను అరికట్టవచ్చని తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవిసత్యానందం తన ఉదారతను చాటుకుని సీఆర్ కాలనీలోని పేదలకు నెలకు సరిపడా బియ్యం బస్తా, కందిపప్పు, నూనె, గోదుమపిండి, కారం, ఇతర నిత్యావసరాలను అందించటం సంతోషకరమని తెలిపారు. ట్రస్ట్ ట్రస్టీ రవి సత్యానందం మాట్లాడుతూ తాము చదువుకుంటున్న రోజులనుంచి పేదలకు సహాయం చేయటం అలవాటని తన తోటి స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు తమవంతుగా తోచిన సహాయంను అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఇదేవిధంగా హైదరాబాద్, ఏటూరు నాగారం, ఖమ్మం, మల్కాపురం, తదితర ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు, నిత్యావసరాల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ కిట్‌లు, తాగునీటికి బావులు తవ్వించటం, వరద బాదితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ కాలనీకి చెందిన 400 మంది పేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ వీరామ్స్, సంసోన్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరికపూడిశెలను సందర్శించిన సాయి వివేకానందరెడ్డి

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలంలోని వరికపూడిశెల ప్రాజెక్టు ప్రాంతాన్ని టిడిపి యువ నాయకులు జూలకంటి సాయి వివేకానందరెడ్డి సందర్శించారు. ప్రాజెక్టు ప్రాంగణంలో సాయి వివేకానందరెడ్డి స్వయంగా పరిశీలనలు జరిపి, ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులు, అలాగే ప్రాజెక్టు పరిధిలోని



అన్ని గ్రామాలకు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు అవసరం ఎంత ప్రధానమో తెలుసుకున్నారు. పల్నాడు ప్రాంతంలో సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు వరికపూడిశెల ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని వివేకానందరెడ్డి భావించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బావపై బావమరిది దాడి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** బావ మరుదులు.. బావలు మేలు కొరతారు అనేది పాత సామెత.. బావ పై బావమరిది దాడి చేసిన సంఘటన తాడేపల్లి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బావమరిది దాడిలో గాయపడిన బావ ప్రస్తుతం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చావు బతుకులు మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళగిరి రత్నాల చెరువులోనివాసం ఉంటున్న బి వాసు గంజాయి కి మత్తు పదార్థాలకు బానిస అయ్యాడు, తాడేపల్లి అమరారెడ్డి నగర్, కత్తుల పేటలో నివాసం ఉంటున్న వాసు బావ రవి బావమరిది బాగు చేద్దామనే ఉద్దేశంతో, కొద్దిరోజుల క్రితం తన ఇంటికి తీసుకొచ్చుకొని, మంచి మాటలు చెప్తూ జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. ఈనెల 14వ తేదీ వాసు అక్క నాగమణి పనిమీద బయటకు వెళ్ళింది. ఇంట్లో ఒంటరిగా నిద్రపోతున్న బావ రవి పై బావమరిది వాసు విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో రవి తీవ్రంగా గాయపడ్డాడు. పక్కనే ఉంటున్న అతని తమ్ముడు రమేష్ కు విషయం తెలిసి వెంటనే తన అన్న రవిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల చికిత్స అనంతరం సోమవారం పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి డాక్టర్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. భార్య నాగమణి తాడేపల్లి పోలీస్ స్టేషన్లో తన తమ్ముడు వాసు, తన భర్త రవి పై దాడి చేసిన విషయాన్ని ఫిర్యాదు చేశారు. వాసుని అదుపులోకి తీసుకున్న తాడేపల్లివాసుని పోలీసులు అటెంప్ట్ మర్డర్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంటీఎంసీ కార్పోరేషన్ ప్రజలు బీపీఎస్ 2025ను సద్వినియోగం చేసుకోవాలి

### -నగర కమిషనర్ అలీంబాషా



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ (ఎంటీఎంసీ) పరిధి లోని ప్రజలు బీపీఎస్ 2025ను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అలీంబాషా కోరారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం GO. MS. No. 225 (12-11-2025) ప్రకారం బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (BPS-2025)ను అమలులోకి తెచ్చిందని తెలిపారు. తేది : 01-01-1985 నుండి 31-08-2025 మధ్య అనుమతులు లేకుండా లేదా ఆమోదిత ప్రణాళికలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు ఈ పథకం కిందకు వస్తాయని తెలిపారు. దరఖాస్తుల నమోదుకు చివరి తేదీ 12-03-2026 అని, కావున మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అలీంబాషా కోరారు.